పరిగి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా
అదనపు కలెక్టర్ శ్రీధర్ బాధ్యతలు

పరిగి, జనవరి 27: పురపాలక సంఘం పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో పరిగి పుర పాలక సంఘం ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం.శ్రీధర్ నియ మితులయ్యారు. ఈ మేరకు సోమవారం పరిగిలోని పురపాలక సంఘం కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ శ్రీధర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పన్నుల వసూలు, ట్రేడ్ లైసెన్సుల జారీ వంటి అంశాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొన తహసీల్దార్, ఎంపీడీవో

కొడంగల్, జనవరి 27: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి గాను ప్రతి సోమవారం చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజా స్పందన కరువైంది. ప్రతి వారం అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు కానీ ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో అధికారులు సమయం వరకు వేచి మళ్లీ విధులకు వెళ్లిపోతున్నారు. ప్రజావాణిని ప్రారంభించిన సందర్భంలో రెండు, మూడు వారాల పాటు అడపా దడపా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చేవని, కానీ ప్రస్తుతం ఒక్క దరఖాస్తు కూడా రావడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. కొడంగల్ మన్సిపల్ పరిధిలో ముస్సిపల్ కార్యాలయంలో పాటు ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నది. కార్యక్రమంలో అన్ని శాఖలకు సబంధించిన అధికారులు హాజరు కావాలనే నిబంధన ఉన్నప్పటికీ మొక్కుబడిగా అధికారులు హాజరవుతుండడంతో నామమాత్రంగా ప్రజావాణి కొనసాగుతున్నది.

విద్యార్థుల అల్పాహారానికి రూ. పదివేలు విరాళం

పెద్దేముల్, జనవరి 27 : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి తన తండ్రి చిన్నారాంరెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల అల్పాహారానికి రూ. 10వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సునిత, ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, రవికుమార్, పాల్గొన్నారు.

యాలాల, జనవరి27: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్ఐ గిరి సూచించారు. సోమవారం మండల పరిధి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 33వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా డ్రంక్ అండ్ డైవ్, సైబర్ నేరాలు, హెల్మెట్, త్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్‌లపై సీఐ నగేష్‌తో కలసి విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ....సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కులకచర్ల, జనవరి 27 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని కులకచర్ల మండల మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, నాయకులు గోపాల్‌నాయక్, లక్ష్మయ్య, నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలి

వికారాబాద్, జనవరి 27 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమ సన్నాహక సదస్సు నిర్వహించారు. అంతకు ముందు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బాబూ జగ్జీవన్ రామ్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ, కడుమూరి ఆనందం, జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన వెయ్యి గొంతులు.. లక్షల డప్పుల కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగళ్ల ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మాదిగ, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు స్వామిదాస్, బి కృష్ణ, జినుగుర్తి నర్సింహులు, తానం నర్సింహులు, డప్పు మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్, అంజి, మల్కాప్ప, డప్పు జగన్, మహిళ నాయకులు అన్నపూర్ణ, పుష్పారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణతో ఉపాధి

- 90 రోజుల పాటు ఎస్సీ కార్పొరేషన్ ట్రైనింగ్
- సర్టిఫికెట్‌తో పాటు కుట్టుమిషన్ అందజేత

కొడంగల్, జనవరి 27: మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఉచిత శిక్షణా కేంద్రం నేతృత్వంలో 90రోజులుగా స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కొనసాగుతున్నది. ఆర్థికంగా వెనుబడిన ఎస్సీ మహిళలకు ఉపాధి అవకాశాలను పొందే విధంగా కుట్టుమిషన్ శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ కాల పరిమితి 90రోజులు. ఒక్కో బ్యాచ్‌లో 35 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం బ్యాచ్‌ల వారీగా పార్వతి, సంపూర్ణ శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో బ్లౌజ్‌లు, కుర్తా పైజామా, చిన్న పిల్లల దుస్తులు వంటి తదితర కుట్టు పనులను నేర్పిస్తున్నారు. గతంలో 70 మందితో కూడిన బ్యాచ్ పూర్తి కావడంతో మళ్లీ 70 మందితో కూడిన మరో బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభించారు. ఈ బ్యాచ్‌కు ఈనెల 31వ తేదీతో శిక్షణ పూర్తి కానుంది. స్థానికంగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల గృహిణిలకు, నిరుద్యోగ యువతులకు చాలా వరకు సద్వినియోగం అవుతుందని తెలిపారు. ప్రైవేటులో శిక్షణ పొందాలంటే ఫీజులు చెల్లించడంతో పాటు నేర్చుకోవడానికి చాలా సమయం పడుతుందని తెలిపారు. ఇక్కడ ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా మూడు నెలల పాటు శిక్షణ అందించడంతో చాలా వరకు నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. స్వంత దుస్తులను కట్టుకోవడంతో పాటు ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించడంతో పాటు సర్టిఫికెట్, కుట్టు మిషన్‌ను అందిండంతో పెట్టుబడి లేకుండా ఉపాధిని పొందే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సర్టిఫికెట్ పొందడం ద్వారా బ్యాంకు ద్వారా లోన్ పొందే అవకాశం కూడా ఉందని ధీమా వ్యక్తం చేశారు.

సంతోషంగా ఉంది..

గృహిణిగా ఇంట్లో ఉండి ఇంటి పనులు పూర్తి అయిన తరువాత ఖాళీ సమయాల్లో ఏమీ తోచడం లేదు. బయట ఒక్క జాకెట్ కుట్టించు కుందామంటే ఎక్కువ ధర పెట్టాల్సి వస్తుంది. పండు గలు, శుభకార్యాలు వంటి ఎన్నో వాటికి కొత్త దుస్తులు కొనాల్సిందే. బట్టలకు పెట్టే ధరకంటే కుట్టేందుకే అధికంగా చెల్లించుకుంటున్నాము. ఇటువంటి శిక్షణతో స్వయంగా కుట్టుకోవడంతో పాటు ఉపాధిని పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు. కుట్టు మిషన్ నేర్చుకోవడం సంతోషంగా ఉంది.

– సి.విజయలక్ష్మి, దౌల్తాబాద్

శిక్షణతో ఉపాధి..

ప్రైవేట్‌గా కుట్టు మిషన్ నేర్చుకోవాలంటే అధికంగా ఫీజు చెల్లించడంతో పాటు నేర్చుకోవడానికి కూడా చాలా సమయం పడుతుంది. బయట నెల రోజుల శిక్షణ అంటారు కానీ నెల రోజుల్లో ఏమీ నేర్చుకునే అవకాశం ఉండదు. ఇక్కడ మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తుండటంతో అన్ని రకాల బట్టలు కుట్టడం నేర్చుకొంటున్నాం. శిక్షణ అనంతరం కుట్టుమిషన్‌తో పాటు సర్టిఫికెట్ ఇస్తున్నారు. దీంతో ఎటువంటి పెట్టబడి లేకుండానే ఉపాధి అవకాశాన్ని పొందవచ్చు.

– సౌజన్య, కొడంగల్

మంచి అవకాశం..

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఉచిత శిక్షణా కేంద్రం అందిస్తున్న ఉచిత శిక్షణ గృహిణులతో పాటు నిరుద్యోగ యువతులకు ఎంతో ఉపయోగం. మహిళలకు ఉచిత శిక్షణ అందించేందుకు మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కల్పించాం. దీంతో చాలా మంది మహిళలు కుట్టు మిషన్ నేర్చుకునేందుకు ముందుకు వస్తున్నారు. బ్యాచ్‌ల వారీగా మూడు నెలల పాటు శిక్షణ అందిస్తున్నాం. ఈనెల 31 వరకు ఈ బ్యాచ్ శిక్షణ పూర్తి కానుంది. మళ్లీ కొత్త బ్యాచ్‌కు శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. – పార్వతి, శిక్షకురాలు

రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

కొడంగల్, జనవరి 27: రోడ్డు ప్రయాణంలో భద్రతలు పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం 33వ రోడ్డు సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో పోలీసు సిబ్బంది బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే క్రమంలో తప్పకుండా హెల్మెంట్ ధరించాలన్నారు. అదేవిధంగా రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని, అతివేగం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే మోటారు వాహన చట్టం కింద తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు తప్పక క్యారీ చేయాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

పేలిన ఫ్రిజ్ .. తప్పిన ప్రమాదం

షాద్‌నగర్, జనవరి 27 : ఇంట్లో ఉన్న ఫ్రిజ్ ఆకస్మాత్తుగా పేలిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం విత్యాల గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఎండీ మహమూద్ నివాసంలో పెద్ద శబ్దాన్ని, కమ్ముకున్న పొగను గమనించిన స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా ఫ్రిజ్ పేలిపోయిన సంగతి గమనించారు. ఇంతలోనే పేలుడు దాటికి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను అదుపుచేసే లోపు ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌తో పాటు ఇతర విలువైన వస్తువులు కాలిపోయాయి. రూ. 2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని బాధితుడు వాపోయాడు. పేలుడు సమ యంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు

విద్యుత్ తీగలు సరిచేయాలి

బషీరాబాద్, జనవరి 27: గ్రామ పరిధిలోని సంగమేశ్వర ఆలయం వద్ద రెండు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని సరి చేయాలని సోమవారం విద్యుత్ ఏఈకి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సంవత్సరం శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగా రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి పాత్లవత్ తులసి భర్త వెంకటనాయక్, నివాసం: 2-82, బట్లగుంట తాండ మదిర, దొంగఎన్నెపల్లి గ్రామము, దోమ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచి వారు తనఖా పెట్టుకొని లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, అక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనియే ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : దొంగెఎన్నెపల్లి గ్రామము, దోమ మండలము, జిల్లా : వికారాబాద్, దొంగెఎన్నెపల్లి గ్రామ పంచాయతి పరిధిలో గల సర్వే నం.153/ఇ, 242 చదరపు గజములు ఖాళీ ప్లాటు కలదు.
హద్దులు : ఉత్తరము: పి. నర్సింగ్ ఇల్లు, దక్షిణము: కె. తుప్పరాం ఇల్లు, తూర్పు : పి. లింగమ్మ ఇల్లు, పడమర : రోడ్డు.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నేహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

- రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భోజన విరామసమయంలో తహసీల్దార్లకు పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయుల వినతి

బషీరాబాద్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

బషీరాబాద్, జనవరి 27: సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, రవీందర్ అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహసీల్దార్ వెంకటేశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 నుంచి అమలవుతున్న సీపీఎస్‌ను రద్దు చేసి యూపీఎస్‌ను కాకుండా ఓపీఎస్‌ను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, సాజిదాబేగం, నాగరాజు తదితరులు ఉన్నారు.

కులకచర్లలో..

కులకచర్ల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కులకచర్ల పీఆర్టీయూ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కులకచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్న సమయంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులను పదవీ విరమణ వరకు పనిచేయించుకొని వారికి అన్యాయం చేయడం దారుణమన్నారు. ఉద్యోగులకు రావల్సిన అలవెన్సులు పదవీ విరణమణ తరువాత చెల్లించి జీతానికి అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ కులకచర్ల మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు నర్సింలుగౌడ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు పెంటయ్య, జైపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీశ్, తావుర్యానాయక్, వీరేశం, శ్రీశైలం, జిల్లా బాధ్యతులు సుధీర్, కృష్ణయ్య, ప్రకాశ్, సంతోశ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి : సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్‌ను విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయు టీఎస్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అన్నారు.. సోమవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజేశ్వర్, సంగమేశ్వర్, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, అలిమోద్దీన్ పాల్గొన్నారు.

పెద్దేముల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని పెద్దేముల్ మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మహేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గోపాల్, గోవింద్, వెంకట్‌రెడ్డి, పాల నవీన్‌కుమార్, రవికాంత్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, ఆనంద్, గొపికృష్ణ, శివకుమార్, నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధారూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వికారాబాద్ జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ షాజిదాబేగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులకు పదవీ విరమణ తరు వాత ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేక ఎన్నో కుటుంబాలు మానసిక ఆందోళనలో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ధారూరు మండల పీఆర్టీయూ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి మాణిక్యం, గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, ఉపాధ్యాయ సంఘ నాయకులు రవీందర్ రెడ్డి, గుణవంత్‌రెడ్డి, శ్రీనివాస్, అంబిక, శ్రీలత, సుదర్శన్, బుచ్చయ్య, శివరామకృష్ణ, అశోక్, ఎల్లప్ప ఉన్నారు.

పెద్దేములో..

ధారురులో..

ప్రమాదవశాత్తు బావిలో జారి వ్యక్తి మృతి

పరిగి, జనవరి 27: పావురాలను పట్టేందుకు బావిలోకి దిగే సమయంలో ప్రమాదవశాత్తు జారి బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పరిగి మండలం నస్కల్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం నస్కల్ గ్రామానికి చెందిన ఉందాండ్ర సుబాన్ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈసారి వేసిన శనగ పంటను అడవి పందులు నాశనం చేస్తుండడంతో గత పది రోజులుగా సుబాన్ రాత్రి సమయంలో పొలం దగ్గర కాపలా ఉంటున్నాడు. ఈనెల 25వ తేదీ రాత్రి 7.30 గంటల సమయంలో పొలానికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన సుబాన్ మరుసటి రోజు ఇంటికి తిరిగి రాలేదు. 27వ తేదీ సోమవారం రాంచంద్రయ్య బావి గడ్డమీద సుబాన్ చెప్పులు, బ్యాటరీ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించగా బావి గడ్డమీద ఉన్న నేరడి చెట్టుకు పాత చీర, టవల్ కట్టి బావిలోకి జారి ఉన్నది. సుబాన్ దాయాదులు బావిలోకి దిగి వెతకకగా సుబాన్ శవం బయల్పడింది. సుబాన్ బావి దరిలో ఉండే అడవి పావురాలు పట్టేందుకు ప్రయత్నించే క్రమంలో జారి బావిలో పడిపోయి ఉంటాడని అతడి భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో ఆరు తులాల బంగారం చోరీ

పరిగి, జనవరి 27: పరిగి పట్టణంలో పట్టపగలు దొంగతనం జరిగింది. పరిగి పట్టణంలోని శాంతినగర్‌లో నివాసముండే దోమ సత్తయ్య కుటుంబం ఓ ఫంక్షన్ కోసం సోమవారం ఉద యం 10 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట సమ యంలో ఇంటి తాళం విరగ్గొట్టబడి ఉండడంతో పక్కవారు చూసి సత్తయ్యకు సమాచారం అందించారు. వెంటనే సత్తయ్య ఇంటికి వచ్చి పరిశీలించగా తాళం విరగ్గొట్టబడి ఉన్నది. ఇంటి లోపల బీరువా తాళం విరగ్గొట్టి ఆరు తులాల బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడ్డారు. ఆ పక్కనే గల బీరువా మరో అరలో నగదు ఉన్నప్పటికీ ముట్టుకోలేదు. ఈ విషయమై సత్తయ్య పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలి

పూడూరు,జనవరి 27: విద్యార్థులు క్రీడలతో పాటు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని విటేక్ స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులు డైరెక్టర్లు సంతోష్, భూపతి సంజీవయ్య పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండలం కంకల్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విటేక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒక వాటర్ ప్యూరిఫైయర్ 500 లీటర్లు, ఆరు కంప్యూటర్లు, రూ.10లక్షలతో ఎల్ఈడి స్క్రీన్స్, ఈశ్వర్‌రావు ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు తమ సంస్థ నుండి సహకారం ఉంటుందని తెలిపారు. పాఠశాలకు విటేక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు మౌళిక సదుపాయలు కల్పించినందుకు ప్రధానోపాధ్యాయులు పుష్ప, లక్ష్మణ్, గ్రామ యువజన సంఘాల నాయకుడు రవీందర్, శివకుమార్, వేణు కుమార్, రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

నందిగామ, జనవరి27: బీహార్ రాష్ట్రానికి చెందిన సిమ్ముని కుమార్, భార్య సంగీత ఇద్దరు కుమారులతో కలిసి కొన్ని రోజులుగా మండల పరిధిలోని పృథ్వీ కాలనీలో నివాసం ఉంటు జీవనం సాగిస్తున్నాడు. సిమ్ముని కుమార్ చిన్న కుమారుడు ఆయుష్(3) అడుకుంటూ ఇంటి పక్కన ఉన్న నీటి సంపులో పడి మృతి చెందాడు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందిగామ సీఐ ప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడు మృతి

షాద్‌నగర్, జనవరి 27: చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన రాకేశ్ అనే కార్మికుడు పట్టణంలోని దూసకల్ రోడ్డులో ఉన్న ఓ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24న విధులు ముగించుకొని తన స్నేహితునితో కలిసి బైక్‌పైన ఇంటికి వస్తుడగా షాద్‌నగర్ బైపాస్ రోడ్డు సమీపంలో ఎదురుగా వస్తున్న కారును ఢి కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాకేశ్‌ను హైదరాబాద్‌లోని ఈఎస్ఐ దవాఖానకు తరలించారు. అక్కడే వైద్యం పొందుతూ సోమవారం మృతి చెందాడు. రాకేశ్ మృతి పట్ల తోటి కార్మికులు విచారం వ్యక్తం చేశారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ రాత్లవత్ సురేష్ తండ్రి సోమ్లా, నివాసం: 4-91, రావి చెట్టు బావి తాండ, చెదురువల్లి గ్రామము, వెల్దండ మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచి వారు తనఖా పెట్టుకొని లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, అక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనియే ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు క